## క్లుప్తంగా

### లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల నిరసన



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

కాకినాడ రూరల్: సర్పవరం పోలీసుస్టేషన్ ఎదురుగా మెయిన్ రోడ్డుపై లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు బైఠాయించి బుధవారం ఉదయం నిరసన వ్యక్తం చేశారు. భారీ ఎత్తున తరలివచ్చిన సభ్యులు ప్లకార్డుతతో తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. యూనియన్ వాహనాలు కాకుండా ప్రైవేట్ వాహనాలను బొగ్గు తరలింపునకు అనుమతి ఇవ్వడంతో తాము నష్టపోతు న్నామని నిరసన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ప్రమేయం లేకుండా యూనియన్ ద్వారా వాహనాలు పంపాలని ఆందోళన చేస్తున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులకు సర్పవరం పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు నచ్చజెప్పడంతో వారు అక్కడ నుంచి ప్రదర్శ నగా ఎస్పీ కార్యాలయం వైపు వెళ్లారు.

### ఆంజనేయులురెడ్డికి తెలుగు తేజం పురస్కారం



ఆంజనేయులు రెడ్డిని సత్కరిస్తున్న నిర్వాహకులు

కాకినాడ రూరల్: కాకినాడలో సేవా కార్యక్ర మాలకు ముందు వరసలో ఉండి గుర్తింపు పొందిన అనపాల ఆంజనేయులురెడ్డిని తెలుగు తేజం జాతీయ ప్రతిభా పురస్కారంతో ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవ స్థాపకుడు డాక్టరు అద్దంకి రాజా యోనా సత్క రించారు. గోదావరి ఉత్సవ్ పేరిట రాజమ హేంద్రవరం ధర్మంచర కమ్యూనిటీ హాలులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాలలో సేవలందించిన వారిని ఘనంగా సత్కరించారు. కాకినాడకు చెందిన ఆంజనేయులు రెడ్డికి పట్టాభిషేకం చేసి జ్ఞాపిక, పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో మాస్ట్రో డాక్టరు గజల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి, కతిమండ ప్రతాప్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| **మున్సిపల్ అధికారులు** | |
| కమిషనర్ | 9100945696 |
| అదనపు కమిషనర్ | 9849907096 |
| డిప్యూటీ కమిషనర్ | 9949921555 |
| ఏసీపీ | 9989743049 |
| ఎంహెచ్‌వో | 9949432320 |
| ఎస్ఈ | 9959988639 |
| మేనేజర్ | 7093519888 |
| టీపీఆర్వో | 9701385284 |
| అకౌంట్ ఆఫీసర్ | 9849907084 |
| సిటీ మిషన్ మేనేజర్ | 7901610084 |
| **పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు** | |
| డివిజనల్ పంచాయతీ అధికారి | 9849903188 |
| ఫుడ్ ఇన్‌స్పెక్టర్ | 9494297564 |
| ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ | 9100121109 |
| జిల్లా వ్యవసాయశాఖాధికారి | 8331056483 |
| దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ | 9290145126 |
| గృహ నిర్మాణశాఖ డీఈ | 7093930577 |
| పశుసంవర్ధకశాఖ జేడీ | 9989932835 |
| డీసీసీబీ జీయం | 8341208227 |
| జిల్లా సహకారశాఖ అధికారి | 9100109168 |
| **జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు** | |
| సూపరింటెండెంట్ | 98499 03870, 0884 2302001 |
| సీఎస్ ఆర్ఎంవో | 98499 03871 |
| డీసీఎస్ ఆర్ఎంవో | 98499 03871 |
| ఆర్ఎంవో | 0884 2302003 |
| డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్ | 0884 2302002 |
| అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) | 98499 03873, 0884 2302004 |
| పోలీస్ అవుట్‌పోస్ట్ | 83329 57924 |
| అత్యవసర విభాగం | 0884 2302021 |
| బ్లడ్ బ్యాంక్ | 0884 2302009 |
| మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ) | 0884 2302018 |

### కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

| | |
|---|---|
| ఎంపీడీఓ | 9346790819 |
| తహసీల్దార్ | 9849903908 |
| ఈఓ పీఆర్ ఆర్డీ | 9849352293 |
| మండల ఇంజనీరింగ్ అధికారి | 8886865417 |
| మండల వ్యవసాయాధికారి | 8331056589 |
| ఎంఈఓ–1 | 8008293994 |
| ఎంఈఓ–2 | 8919940656 |
| హౌసింగ్ ఏఈఈ | 7093930450 |
| ఉపాధిపథకం ఏపీఓ | 7093998259 |
| వెలుగు ఏపీఎం | 9959989273 |
| ఎలక్ట్రికల్ ఏఈ | 9440812638 |
| ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ | 9603007219 |
| ఇరిగేషన్ ఏఈఈ | 9704651826 |
| డ్రెయినేజ్‌శాఖ ఏఈఈ | 9963744219 |
| ఆర్అండ్‌బి ఏఈఈ | 9440818530 |
| కరప పీహెచ్‌సీ డాక్టర్ | 8096940176 |
| వేళంగి పీహెచ్‌సీ డాక్టర్ | 9962553545 |
| పశుసంవర్ధకశాఖ ఏడీఏ | 9490047668 |
| నడకుదురు వెటర్నరీడాక్టర్ | 9652547579 |
| వేళంగి వెటర్నరీ డాక్టర్ | 8332973558 |
| అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్ | 9494671642 |
| ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ | 9704512131 |

# ఆదమరిస్తే.. అంతే!



పిఠాపురం-కాకినాడ మార్గంలో రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ వద్ద కనకదుర్గమ్మ ఆలయం ఎదురుగా గోతులతో నిండిన ప్రధాన రహదారి



రాయుడుపాలెం జంక్షన్ సమీపంలో రహదారిపై ఏర్పడిన గోతులు

- రాయుడుపాలెం జంక్షన్, ఏపీఐఐసీ కాలనీ వద్ద కలవరపెడుతున్న గోతులు
- ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్ర వాహనదారులు

కాకినాడ రూరల్: పిఠాపురం–కాకినాడ మార్గం లో రాయుడుపాలెం జంక్షన్, ఏపీఐఐసీ కాలనీ వద్ద కనకదుర్గమ్మ గుడి రహదారిపై ఏర్పడిన పెద్ద పెద్ద గోతులు వాహనదారులకు ప్రాణ సం కటంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ వద్ద కనకదుర్గమ్మ గుడి ఎదురుగా డివైడర్‌కు పక్కనే పొడవుగా రోడ్డుపై పార లేచిపోయి గొయ్యిలు ఏర్పడ్డాయి. ఇటీవల స్కూటీపై వెళు తున్న మహిళ గోతిలో పడి కింద పడిపోయింది. ఇదే సమయంలో వెనక నుంచి బస్సు రావ డంతో ఆమెకు పెద్ద ప్రమాదం తప్పిందని స్థాని కులు చెబుతున్నారు. బస్సు డ్రైవర్ అప్రమత్తం గా ఉండడంతో ఆమెపై నుంచి చక్రాలు వెళ్లకుం డా ఆపగలిగారని శివ అనే మెకానికర్ తెలియ జేశారు. సంక్రాంతికి ముందు గోతులు పూడ్చి వేతపై పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్న కూటమి సర్కార్ కాకినాడకు రాకపోకలు సాగిం చే పిఠాపురం రోడ్డుపై నిర్లక్ష్యం వహించడం విమర్శలకు తావిస్తోంది.

### దోమల నివారణ చర్యలు చేపట్టండి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దిశ కమిటీ సభ్యులు

కాకినాడ సిటీ: నగరంలో దోమల నివారణ, పారి శుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని దిశ కమిటీ సభ్యులు కలెక్టర్ షణ్మోహన్, నగరపాలక సంస్థ కమిషనర్ భావనను కోరారు. బుధవారం దిశ కమిటీ సభ్యులైన నందమూరి వినోద్, డి.స్వాతి, వై.సోనీ ఫ్లోరెన్స్‌లు కలెక్టర్, కమిషనర్లను కలిసి వినతిపత్రం అందజేశారు. కాకినాడ నగరంలో అపారిశుధ్యం తాండవిస్తోందని, దీనివల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

## ఘనంగా ఉప్పాలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం



అమ్మవారిని దర్శించుకుంటున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కన్నబాబు, ఎంపీపీ తదితరులు



కరపలో కలశాలతో ఊరేగుతున్న ముత్తైదువులు, బాలికలు

కరప: గ్రామదేవత ఉప్పాలమ్మతల్లి పునఃప్రతిష్ఠా ద్వి తీయ వార్షికోత్సవాన్ని బుధవారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చ కుడు విలపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులు అమ్మవారికి అభిషేకం, అమ్మవారి మూలమంత్ర మూర్తికి విశేష పూజలు చేశారు. తర్వాత కుంకుమ పూజలు, హోమం నిర్వహిం చారు. రెండేళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్యే కురసాల కన్న బాబు గ్రామస్తుల వినతి మేరకు రూ.40 లక్షలు మం జూరు చేయగా గ్రామస్తులు, భక్తులు ఇచ్చిన విరాళా లతో గ్రామదేవత ఆలయాన్ని పునర్నిర్మించారు. ముందుగా గ్రామంలోని ముత్తైదువులు, బాలికలు కలశాలను తలపై పెట్టుకుని దుర్గాదేవి గుడి నుంచి గరగ నృత్యాలు, డప్పుల వాయిద్యాలతో ఊరేగిం పుగా ఉప్పాలమ్మతల్లి గుడికి చేరుకుని కలశపూజ, కుంకుమార్చన చేశారు. కరప, పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకు ని, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కరప పరిసర గ్రామాల నుంచి పదే వేలమంది భక్తులు వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**గ్రామ దేవత ఉప్పాలమ్మను దర్శించుకున్న నాయకులు**

కరప గ్రామదేవత ఉప్పాలమ్మతల్లిని పలువురు నాయకులు దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి కురసాల కన్నబాబు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, జెడ్పీ టీసీ యాళ్ల సుబ్బారావు, వైస్ ఎంపీపీ పాట్నీడి భీమే శ్వరరావు, గ్రామసర్పంచ్ సాదే ఆశాజ్యోతి, గ్రామకా ర్యదర్శి యు.నిర్మలాదేవి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిన్నారి మురళీకృష్ణ, వివిధ గ్రామాల సర్పం చులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు గ్రామదేవత ఉప్పాలమ్మతల్లిని దర్శించుకున్నారు.

## కేంద్ర బడ్జెట్ నమూనా ప్రతుల దహనం

- కరపలో కౌలు రైతుల నిరసన



రామకంచిరాజునగర్ కాలనీ వద్ద బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న కౌలు రైతులు

కరప: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు వ్యతిరేకంగా ఉందని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ విమర్శించారు. కరప శివారు రామకంచిరాజునగర్ కాలనీ సమీపంలోని పొలాల్లో బుధవారం సాయంత్రం రసాయన మం దులు పిచికారీ చేస్తున్న రైతులతో కలిసి ఆయన మాట్లాడారు. రైతాంగానికి వ్యతిరేకంగా బడ్జెట్ ప్రవే శపెట్టారని, ఎరువులు, పురుగు మందులపై ఉన్న సబ్సిడీని పూర్తిగా ఎత్తివేస్తూ రైతుల నడ్డి విరిచేందుకు పూనుకుందన్నారు. ప్రధానంగా కౌలు రైతులను కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. రాష్ట్రం లో కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం కనీసం పెట్టు బడి సాయం అందించడంలేదని, ఇచ్చిన హామీని కూడా అమలు చేయడంలేదని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ, రైతులను విస్మరిస్తోంద న్నారు. కౌలు రైతులతో కలిసి బడ్జెట్ నమూనా ప్రతులను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అయినా బడ్జెట్‌లో పెట్టుబడి సాయం అందించేందురు బడ్జెట్‌లో నిధులు కేటా యించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. కౌలురైతులు సీహెచ్ రమణి, రాయుడు అప్పన్న, వాసంశెట్టి సత్యనారాయణ, అచంట కృష్ణ, యాళ్ల సోమన్న, నల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వెంకన్న కల్యాణోత్సవాలు



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మహాలక్ష్మి దంపతులు

కాకినాడ సిటీ: కాకినాడ సాంబమూర్తినగర్‌లోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవాలు బుధవారంతో ముగి శాయి. బుధవారం సాయంత్రం పూర్ణాహుతి, శ్రీపు ష్పయాగ మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, మహాలక్ష్మి దంపతులు ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ప్రశాంతంగా కాకినాడ ప్రెస్‌క్లబ్ ఎన్నికలు



విజయం సాధించిన రెడ్డిపల్లి రాజేష్ ప్యానల్ సభ్యులు

బోట్‌క్లబ్: కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో రెడ్డిపల్లి రాజేష్ ప్యానెల్ ఘన విజయం సాధించిం ది. గవర్నింగ్ బాడీ ఆధ్వర్యంలో కాకినాడ సంజయ్ నగర్‌లో ప్రెస్‌క్లబ్ ఎన్నికలు నిర్వహించారు. 3వ తేదీన నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. దీనిలో రాజేష్ ప్యానెల్ నుంచి కోశాధికారి, ఒక జాయింట్ సెక్రటరీ పదవులు ఏకగ్రీవంగా గెలుపొందారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరిగిన పోలింగ్‌లో 96 శాతం మంది సభ్యులు తమ ఓటు హక్కు విని యోగించుకున్నారు. మొత్తం 133 మందికి 127 మంది పోలింగ్‌లో పాల్గొన్నారు. రాజేష ప్యానెల్ తరపున పోటీ చేసిన అభ్యర్థులందరూ ఘన విజయం సాధించారు. అధ్యక్షుడిగా రెడ్డిపల్లి రాజే ష్, కార్యదర్శిగా డెంకాడ మోహన్, కోశాధికారిగా పి.చైతన్య, ఉపాధ్యక్షులుగా చిక్కం షణ్ముఖ పళ్లం రాజు, వి.గోపినాథ్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్‌కే చిష్టి, డి.ఏడుకొండలు, సభ్యులుగా ఆక్లె శ్రీనివాస్, గుండు శ్రీనివాస్, ఎం.వెంకటరమణ, అనసూరి సూర్యనారాయణ, ఎంఎస్ఎస్ కిశోర్ విజయం సాధించారు. ముమ్మిడి లక్ష్మణ్ ప్యానెల్ నుంచి కార్యవర్గ సభ్యురాలిగా పోటీ చేసిన జేకే మహాలక్ష్మి గెలుపొందారు. గవర్నింగ్ కమిటీ సభ్యు లుగా స్వాతిప్రసాద్, ఏకే దురాని, సబ్బెళ్ళ శివన్నా రాయణరెడ్డి, డీవీఎస్ రామాంజనేయులు (అం జిబాబు), నవీన్‌రాజ్, వీధి సాయినాథ్, కృష్ణంరా జు, ఎల్.శ్రీనివాసరావు, ఎం కృష్ణ, దుర్గారావు, మూర్తి వ్యవహరించారు. విజయం సాధించిన వారిని సభ్యులు ఘనంగా సత్కరించారు.

### రూ.2 వేలతో రూ.40 లక్షల ప్రమాద బీమా

బాలాజీచెరువు: భారతీయ స్టేట్ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని (పీఏఐ) మరింత విస్తరించింది. ఏడాదికి రూ.2వేల ప్రీమియంతో రూ.40 లక్షలు ప్రమాద బీమా కల్పిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకె ళ్తున్నట్టు జీఎస్‌టీయూ కాకినాడ ఎస్‌బీఐ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఆర్.సాయిరామప్ర సాద్ బుధవారం తెలిపారు. ప్రీమియం రూ.100కు రూ.2లక్షలు మొదలు కుని గరి ష్ఠంగా రూ.2వేలకు రూ.40లక్షల ప్రమాద బీమా పొందవచ్చని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, కరెంట్ షాకులు, వరదలు, భూకంపం, పాము, తేలుకాటు, మరణాలకు వర్తిస్తుందని, వయస్సు 18 నుంచి 65 సంవ త్సరాల వరకూ ఉన్న వారు ఏవరైనా బీమా చేయించుకోవచ్చని వెల్లడించారు.

### చేపల చెరువు లీజు హక్కుకు రేపు వేలం

కాకినాడ రూరల్: సర్పవరం గ్రామంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయానికి చెందిన 2.5 ఎకరాలలోని చేపల చేరువులో చేపల పెంపకం లీజు హక్కు పొం దేందుకు మూడు నెలల కాల పరిమితితో శుక్రవారం వేలం పాట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సర్పవరంలోని భావనారా యణస్వామి ఆలయం ప్రాంగణంలో మధ్యాహ్నం 3 గంటలకు దేవదాయ శాఖ తనిఖీదారు సమక్షంలో జరగనున్న వేలం పాటలో పాల్గొనేందుకు ఉత్సాహం ఉన్న వారు రూ.లక్ష ధరావత్తు చెల్లించి పాల్గొ నవచ్చని ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ తెలియజేశారు.

### లైఫ్ సర్టిఫికెట్ల జారీలో పెన్షనర్స్ సంఘానికి ప్రథమ స్థానం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సంఘ అధ్యక్షుడు పద్మనాభం

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): విశ్రాంత ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికెట్ల జారీలో జిల్లా పెన్షనర్ల సంఘ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా విశ్రాంత ఉద్యో గుల సంఘ అధ్యక్షుడు కె.పద్మనాభం పేర్కొ న్నారు. బుధవారం స్థానిక పెన్షనర్ల భవన్‌లో సంఘ అధ్యక్షుడు పద్మనాభం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంఘ పటిష్ట తకు సభ్యులందరూ సహకరించాలన్నారు. సూర్యగ్లోబల్ ఆర్థోపెడిక్ సర్జన్‌డాక్టర్ టీఎస్ ఎస్ దక్షిణామూర్తి ఎముకల సమస్యలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రధాన కార్యదర్శి సూకరాజు మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మూర్తి, నిత్యానందం, భాస్కరరావు తదతరులు పాల్గొన్నారు.

## నగరంలో కమిషనర్ పర్యటన



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ భావన

కాకినాడ సిటీ: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగం గా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన బుధవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యపు పనులను పరిశీలించారు. 11వ సర్కిల్లో 37వ డివిజన్ అంబేడ్కర్ భవనం ప్రాం తంలో పారిశుధ్యపు పనులను తనిఖీ చేశారు. రోడ్లు, డ్రైన్లు పరిశుభ్రత ఇంటింటా చెత్త సేకరణ ఎలా జరుగుతుంది వంటి విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఏడో సర్కిల్ అన్నమ్మఘాటీ సెంటర్, 26వ డివిజన్లలో పారిశుధ్య పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వై జర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బయ్య హోటల్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



ఎక్స్‌పైర్ తేదీ లేకుండా విక్రయిస్తున్న ఆహార పదార్థాలు



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న అధికారులు

బోట్‌క్లబ్: కాకినాడలో ఎంతో పేరుగాంచిన సుబ్బయ్య హోటళ్లపై బుధవారం రాత్రి ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. కందిపొడి, కారం పొడి వంటివి పాడైపోయినా అమ్ముతున్నారని రాజమ హేంద్రవరానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు నేపథ్యం లో ఈ దాడులు చేసినట్టు ఫుడ్‌సేఫ్టీ అసిస్టెంట్ కం ట్రోల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ తనిఖీల్లో సుబ్బయ్య హోటళ్లలో పలు రకాల ఆహార పదార్థాలకు ఎక్స్‌పైర్ డేటు లేకుండా విక్రయిస్తున్నారని, దీనిని గుర్తించిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఆయా ఆహార పదార్థాలను సీజ్ చేశారు. సుమారు 6 వేలు విలువ చేసే ఈ ఆహార పదార్థాలను ల్యాబ్‌కు పంపించారు. వాటిలో నాణ్యత లేకుంటే చర్యలు తీసుకొంటామన్నారు.

**గతంలో అపరాధ రుసుం విధించినా..**

గతంలో సుబ్బయ్య హోటళ్లపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించి పలు రకాలు ఆహార పదార్థాలు నాణ్యత లేకపోవడంతో వాటిని సీజ్ చేసి ల్యాబ్‌కు పంపారు. వీటిలో నాణ్యత లేదని ల్యాబ్ నివేదిక రావడంతో జాయింట్ కలెక్టర్ కోర్టులో కేసు వేయడంతో వారికి రూ.25 వేలు అపరాధ రుసుం విధించారు. అయినప్పటికీ వీరిలో మార్పు రాలేదని, ఆహార పదార్థాలు నాణ్యత లేకుండా విక్రయిస్తు న్నారు. ప్రస్తుతం ఉన్న మూడు హోటళ్లపై కేసులు నమోదు చేస్తున్నట్టు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ శ్రీని వాసరావు తెలిపారు. ఈ దాడుల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

### ఉల్లాసంగా ఐటా టెన్నిస్ పోటీలు



డీఎస్‌ఏలో టెన్నిస్‌లో పోటీ పడుతున్న క్రీడాకారుడు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటి): ఏపీ లాన్ టెన్నిస్ సహకారంతో జిల్లా లాన్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ డీఎస్ఏలో జరుగుతున్న అండర్–16 ఆలిండియా ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు బుధవారం ఉల్లాసంగా జరిగాయి. క్వార్టర్ ఫైనల్స్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో బాలుర సింగిల్స్‌లో ఏవీ సూర్య (ఏపీ)పై ధ్రువ్(తమిళనాడు) 6–0, 6–1, దుర్గశ్రీ (ఏపీ)పై తనిష్ (తెలంగాణ) 3–6, 6–3, 6–4, విక్రాంక్ (తెలంగాణ)పై విన్సెంట్ (ఏపి)6–2, 6–4 స్కోర్‌తోను, భువన్ (తెలంగాణ)పై భువన్ (ఏపీ) 7–5, 6–1 స్కోర్‌తోడాతో గెలుపొందారు. బాలికల విభాగంలో సుమేర (ఏపీ)పై జోషిత (ఏపీ) 7–6, 6–1, స్కోర్‌తోను, జానకి (ఏపీ)పై గౌరిశ్రీ (తెలంగాణ) 6–3, 6–1, లేఖ్య (ఏపీ)పై సవర్ణిక (తెలంగాణ) 7–5, 7–5, సంజన (ఏపీ)పై జోహ (తెలంగాణ) 6–2, 6–3 స్కోర్‌తో విజయం సాధించి సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. బుధవారం నిర్వహించిన పోటీలను ఏపీ లాన్ టెన్నిస్ సంఘ కార్యదర్శి పీవీ రామ్ కుమార్, టోర్నీ చీఫ్ రిఫరీ శివకుమార్ పర్యవేక్షించారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలి




లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల ప్రతినిధులు

- కార్మిక సంఘాల పిలుపు

కాకినాడ సిటీ: లేబర్ కోడ్‌ల అమలను నిలిపి వేసి, రద్దు చేయాలని, ఏ రంగంలో పని చేసే కార్మికునికై నా ధరలకనుగుణంగా రూ.26 వేలు కనీస వేతనం చెల్లించాలంటూ బుధవారం కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ప్రతినిధులు దువ్వా శేషుబాబ్జి, జె.వెంక టేశ్వర్లు, తాళ్లూరు రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల లాభాలను మరింత పెంచేం దుకు, హక్కులు లేని కార్మికులను యాజమాన్యాలు దోచుకునేందుకు ఈ నాలుగు లేబర్ కోడ్లు తీసుకు వచ్చారని విమర్శించారు. కరోనా సమయంలో గుట్టుచప్పుడు కాకుండా మోదీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని దుయ్యబట్టారు. ఇవి అమలులోకి వస్తే భారీ పరిశ్రమలు సైతం కార్మిక చట్టాల నుంచి మినహాయించి వాటిలో పని చేసే కార్మికులకు తీవ్ర అన్యాయానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాలు తమ బల ప్రయోగంతో లేబర్ కోడ్‌లలో ఇష్టానుసారం మార్పులు చేసి కార్మికుల శ్రమను దోచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అవకా శాలు కల్పించిందన్నారు. 500 లోపు కార్మికులు ఉం డే పరిశ్రమలలో సేఫ్టీ అధికారి ఉండాల్సిన అవ సరం లేదన్నారు. అంబులెన్స్ కూడా తొలగించుకో వచ్చనే ప్రమాదకర నిర్ణయాలు ఈ లేబర్ కోడ్లలో ఉన్నాయన్నారు. యాజమాన్యాలు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి ప్రాథమిక చట్టాలను అమలు చేయకపోయినా వాటిపై విధించే శిక్షలను ఈ లేబర్ కోడ్లలో తొలగించి దేశ కార్మిక వర్గాన్ని ఏ హక్కులు లేని బానిసలుగా మారుస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా సంఘాలతో నిమిత్తం లేకుండా కార్మి కులందరూ ఐక్య పోరాటాలు నిర్వహించడానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జి.బేబీరాణి, చెక్కల రాజ్‌కుమార్, మలకా రమణ, చంద్రమళ్ల పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, చివుకుల వెంక టరావు, దుంపలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.